ధర్మపురిలో గోదావరికి హారతినిస్తున్న భక్తులు.

గోదారమ్మకు ఘనంగా హారతి

ధర్మపురి, నవంబర్ 27 : ధర్మపురి క్షేత్రంలో గోదావరిమాతకు హారతి కార్యక్రమం 26వ రోజైన బుధవారం వైభవంగా జరిగింది. ముందుగా లక్ష్మీ నర్సింహ స్వామి వారి దేవస్థానం నుంచి మేళతాళాల మధ్య గోదావరి నది వరకు వేద పండితులు, అర్చకులు, భక్తులు శోభాయాత్రగా చేరుకున్నారు. గోదావరి పుష్కరఘాట్‌పై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై గోదావరి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పండితులు భక్తులతో కలిసి గోదావరినదికి హారతిపట్టారు. అనంతరం మహిళలు నదిలో కార్తీక దీపాలను వదిలారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ ఏ శ్రీనివాస్, అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, శారదా మహిళా మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల ఎమ్మెల్యేకు ఘన సన్మానం

మెట్‌పల్లి, నవంబర్ 27 : పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ, పీజీ కళాశాలలో బుధవారం ఆయుర్వేద సిద్ధాంతి, ప్రథమ వైద్యుడైన ధన్వంతరి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్‌ను పూలమాలలు, శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు విద్యపై ప్రత్యేక దృష్టి సారించి చదవాలని, మంచి లక్ష్యాలను ఎంచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ తెలంగాణ రాష్ట్రంలో మంచి వైద్యుడిగా పేరు ప్రఖ్యాతలు పొందారని కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంతోష్, వైస్‌ప్రిన్సిపాల్ రాజు, ఉపన్యాసకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంజయ్‌ను సన్మానిస్తున్న కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్

లక్ష్మీనర్సింహస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ

మేడిపల్లి, నవంబర్ 27 : భీమారం మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి నూతన ఆలయ అభివృద్ధి కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడిగా గుండేటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా బీ లక్ష్మణ్, ఏలేటి సతీశ్‌రెడ్డి, కార్యదర్శులుగా చెక్కపల్లి సంజీవ్, వీ నరేశ్‌గౌడ్, సలహాదారులుగా గుగ్గిల్ల రవిగౌడ్, చెక్కపల్లి రఘు, పల్లి అర్జున్, బసవరాజుల రాజు, పల్లి భీమయ్య, చెక్కపల్లి శంకర్, యువజన సంఘ సభ్యులుగా పరమేశ్‌రావు, చింతలపల్లి మహేందర్ రెడ్డి, పల్లి కర్నెశ్, దాసరి నాగరాజు, దురిశెట్టి రవి తేజ, చిలివేరి వెంకటేశ్, గుండేటి సాయిరాం, కే నానిగౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులను శాలువాతో సన్మానించారు. అన్ని కుల సంఘాల సభ్యులు, యువత పాల్గొన్నారు.

తాటిపల్లిలో తాగునీటి కేంద్రం ప్రారంభం

మల్యాల, నవంబర్ 27 : మండలంలోని తాటిపల్లి గ్రామంలో ఫ్లోరైడ్ రహిత సమాజం కోసం సురక్షిత శుద్ధజలం కేంద్రంను కరీంనగర్‌కు చెందిన ఫాతిమానగర్ అడోరేషన్ సొసైటీ బృందం సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసి, బుధవారం గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. ఈ క్రమంలో సొసైటీ సభ్యులు స్పేయిన్ దేశానికి చెందిన రోషియా, ఆలియాభట్ చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో దీప్తి, ప్రీతి, అనిశ్, వెలగాని, ఆనందరెడ్డి, మహిపాల్‌రెడ్డి, లక్ష్మణాచారి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

కొడిమ్యాల, నవంబర్ 27 : మండలంలోని తిప్పాయిపల్లిలో బుధవారం రాజన్నసిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కొదురుపాక బీసీఎం (బుచ్చమ్మ చంద్రమౌళి మెమోరియల్ ట్రస్టు) కంటి దవాఖాన ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన లభించింది. ఈ సందర్భంగా కంటి వైద్య నిపుణుడు రీటా బహదూర్ షా 150 మందికి కంటి వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 30 మందికి కంటి ఆపరేషన్లు అవసరముందని గుర్తించారు. అవసరమున్న వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు బిర్లా అనూషరెడ్డి, విజన్ అన్వేశ్, రాజు రవి పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేస్తున్న వైద్యురాలు

నిరుపేద అమ్మాయికి చేయూత

జగిత్యాల టవర్ సర్కిల్, నవంబర్ 27 : నిరుపేద అమ్మాయి వివాహానికి చేయూతనివ్వమని మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామానికి చెందిన పొగాకు లక్ష్మి, రాజేశ్ పుత్రిక సౌమ్య వివాహానికి చేయూతను అందించారు. శ్రీ సత్యసాయి అభయ హస్తం, జగిత్యాల సభ్యులను అర్థించగా, వారి ఆధ్వర్యంలో రాజేశుని ఈశ్వరయ్య, సహకారంతో వివాహానికి కావాల్సిన పుస్తె, మట్టెలు, బిందె, తాంబూలం, పెళ్లిచీర, మంగళహారతి సెట్ బుధవారం శ్రీ గండ రాజేశ్వర స్వామి దేవస్థానం, జగిత్యాల ప్రాంగణంలో అందజేశారు. జగిత్యాల జిల్లా ఆవోపా అధ్యక్షుడు రాజేశుని శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పటివరకు శ్రీ సత్యసాయి అభయ హస్తం సభ్యులు (185) మంది నిరుపేదలకు పెండ్లికి కావాల్సిన సామగ్రి అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో రాజేశుని సుదర్శన్-అంజనీ, రాజేశుని శ్రావణ్, రాజేశుని శ్రీనివాస్-సుమలత, శ్రీ సత్యసాయి అభయ హస్తం, సభ్యులు పాల్గొన్నారు.

సామగ్రి అందజేస్తున్న సభ్యులు

నర్సన్న సన్నిధితో బిత్తిరి సత్తి పూజలు

ధర్మపురి, నవంబర్ 27 : లక్ష్మీనర్సింహస్వామివారి సన్నిధిలో బుధవారం ప్రముఖ హాస్యనటుడు, టెలివిజన్ వాఖ్యాత కావలి రవికుమార్ అలియాస్ బిత్తిరి సత్తి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం పండితులు ఆయనకు స్వామివారి చిత్రపటం, శేషవస్త్రంతో సన్మానించారు. దేవస్థానం సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌పాల్గొన్నారు.

సత్తిని సన్మానిస్తున్న ఈవో

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)
చెల్గల్ శాఖ (26151)
ఇం.నెం.5-88, చెల్గల్ క్రాస్ రోడ్స్, చెల్గల్ గ్రామం, కరీంనగర్, తెలంగాణ-505455

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6) కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకొనుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా దిగువ తెలియజేయబడినవి:

రుణగ్రహీత పేరు మరియు చిరునామా: 1. శ్రీ మహమ్మద్ రఫి తండ్రి శ్రీ మహమ్మద్ గోరెమియా, నెం.7-7-164, జాంబి గడ్డ, ముక్రంపుర లొకాలిటి, జగిత్యాల, కరీంనగర్, తెలంగాణ-505327. **2. శ్రీమతి అంజుం (సహ-దరఖాస్తుదారు), భర్త శ్రీ మహమ్మద్ రఫి,** నెం.7-7-164, జాంబి గడ్డ, ముక్రంపుర లొకాలిటి, జగిత్యాల, కరీంనగర్, తెలంగాణ-505327.
సదర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించుట ద్వారా రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం: **రూ. 8,25,969.21+ 01.11.2024 నుండి వడ్డీ, లీగల్ మరియు ఇతర చార్జీలు.**

విక్రయించబడు స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ
ఎస్ఆర్ఓ జగిత్యాల, ముక్రంపుర లొకాలిటీ ప్రాపర్ మరియు జగిత్యాల మండలం, కరీంనగర్ జిల్లా వద్ద గల, ఇం.నెం.7-7-164, ఏరియా 74.96 చ.గజాలు లేదా 62.67 చ.మీటర్లు, భూమి మరియు నివాస భవనం యావత్తు, సరిహద్దులు: తూర్పు: షేక్ నబీరుద్దీన్ ఇల్లు (ఇం.నెం.7-7-165), పడమర: 13' అడుగుల రోడ్, ఉత్తరం: షేక్ మొయినుద్దీన్ ఇల్లు (ఇం.నెం.7-7-165), దక్షిణం: 15' వెడల్పు డెడ్ ఎండ్ రోడ్.
పైన తెలిపిన సదరు ఆస్తి **శ్రీ మహమ్మద్ రఫి తండ్రి శ్రీ మహమ్మద్ గోరెమియా** కు చెందినది, ఇది ఫ్రీహోల్డ్ ప్రాపర్టీ.

రిజర్వు ధర: రూ. 25,64,000/- బయానా: రూ. 2,56,400/- బిడ్ పెంపుదల రూ. 27,000/-

వేలం తేది మరియు సమయం: 13-12-2024 (శుక్రవారం) మ॥ 12.00 గం. మరియు సా॥ 5.00 గం. మధ్య (10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో). ఇ-వేలం వెబ్‌సైట్- https://ebkray.in

బయానా దాఖలు కొరకు చివర తేది: 12.12.2024 (బుధవారం) సా.5.00 గం.లోగా.

మొబైల్ నం. మరియు చెల్లుబాటగు ఇ-మెయిల్ ID ఉపయోగించి **https://ebkray.in** లో రిజిస్టర్ అవ్వండి. రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడింగ్ రూల్స్ కొరకు **https://ebkray.in** యొక్క హోం పేజ్‌లో ఏర్పాటు చేసిన బయ్యర్ మ్యానువల్ లింక్‌ను దర్శించండి. విచారణల కొరకు సంప్రదించండి: 8291220220 ఇ-మెయిల్ **ID support.ebkray@psballiance.com.** ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుటకు మరియు వారి బిడ్లను దాఖలు చేసేముందు వేలం అమ్మకం యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు బిడ్డర్లు వెబ్‌సైట్ **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** మరియు **www.unionbankofindia.co.in** ను చూడవలసిందిగా బిడ్డర్లకు సూచించడమైనది. గెలుపొందిన బిడ్డరు ఇ-బిడ్డింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత ఇ-మెయిల్ ద్వారా తెలియజేయబడును. ఆసక్తి గల బిడ్డరు సంప్రదించగలరు: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చెల్గల్ శాఖ, ఇం.నెం.5-88, చెల్గల్ క్రాస్ రోడ్స్, చెల్గల్ గ్రామం, కరీంనగర్, తెలంగాణ-505455, ఇమెయిల్: ubin0826154@unionbankofindia.bank.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్8(6)/ రూల్ 9(1) క్రింద పట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన.
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

ప్రచురణ తేది: 28.11.2024, ప్రదేశం: చెల్గల్ **అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

కౌలు రైతులకు అండగా ఉంటా

జడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత

జగిత్యాల టౌన్, నవంబర్ 27 : కౌలు రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటామని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ సవంత సురేశ్ అన్నారు. బుధవారం మండలంలోని హస్నాబాద్ సంఘ కార్యాలయంలో కౌలు రైతుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మగ్బుల్, ఉపాధ్యక్షుడిగా నీలం పెద్దులు, కార్యదర్శిగా జైనపురం భీమ్, సంయుక్త కార్యదర్శిగా పెండల శేఖర్, కోశాధికారిగా ఖయూం, సలహాదారుడిగా మహ్మద్ అబ్దుల్ ఖదీర్, ఈసీ మెంబర్లుగా అబ్దుల్లా, భీమయ్య, పెండల నవీన్, ధర్మేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేశ్ హాజరై మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని హంగులతో కోట్ల రూపాయలు వెచ్చించి మామిడి మార్కెట్‌ను ఏర్పాటు చేసుకున్నామన్నారు. మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క తోనే జగిత్యాల మ్యాంగో మార్కెట్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని కౌలు రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ సవంత సురేశ్

దగ్ధమైన ఆయిల్ పామ్ పంట

ఆయిల్ పామ్ పంట దగ్ధం

జగిత్యాల రూరల్, నవంబర్ 27 : మండలంలోని మోరపల్లి గ్రామంలో దమ్మ మల్లిక మహిళా రైతుకు చెందిన నాలుగు ఎకరాల ఆయిల్‌పామ్ తోట బుధవారం ప్రమాదవశాత్తూ నిప్పంటుకొని దగ్ధమైంది. ఆయిల్ పామ్ సమీపంలోని రైతులు వరి కొయ్యలు కాల్చేందుకు నిప్పంటించగా, ఆ మంటలు వ్యాపించి తోట దగ్ధమైంది. ఆయిల్ పామ్ దహనానికి కరణమైన వారిని శిక్షించాలని, ప్రభుత్వం తమను ఆదుకొని నష్టపరిహారం అందించాలని బాధితురాలు వేడుకొంది.

వేసవి కార్యాచరణ ప్రణాళిక అమలుకు ముందస్తు ఏర్పాట్లు

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 27: రానున్న వేసవిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు జిల్లాలో ముందస్తు కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నట్లు ఎన్పీడీసీఎల్ ఎస్ఈ శాలియా నాయక్ తెలిపారు. మండలంలోని జగ్గసాగర్ 33కేవీ ఫీడర్ నుంచి చౌలమద్ది సబ్‌స్టేషన్ వరకు రూ. 25 లక్షలతో నిర్మించిన అంతర్గత ప్రత్యామ్నాయ లైన్‌ను బుధవారం ఎస్ఈ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో విరివిగా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ మనోహర్, ఏఈలు అజయ్, అమరేందర్, రవి, ప్రదీప్, సబ్ ఇంజినీర్లు నవీన్, రమేశ్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఉండేడలో ఉచిత వైద్య శిబిరం

వెల్గటూర్, నవంబర్ 27 : మండలంలోని ఉండేడలో బుధవారం కరీంనగర్ మెడికవర్ దవాఖాన, యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో 150 మందికి ఉచితంగా ఈసీజీ, 2డీకో, బీపీ, షుగర్ తదితర పరీక్షలు డా నందకిశోర్ నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ ఆధునిక వైద్య సేవలు అందిస్తున్న మెడికవర్ దవాఖాన వైద్య సేవలను గ్రామీణ ప్రాంత ప్రజలకు అందించడమే లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణకర్, అసిస్టెంట్ మేనేజర్ దాసరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ అధికారులు రైతులు కేడీసీసీ బ్యాంకులో సంబురాలు

ఇబ్రహీంపట్నం, నవంబర్ 27 : మండలంలోని కేడీసీసీ బ్యాంకులో బుధవారం రైతులతో కలిసి అధికారులు సంబురాలు జరుపుకున్నారు. దేశంలోని నంబర్‌వన్‌గా కేడీసీసీ బ్యాంకు కావడంతో కేంద్ర మంత్రి చేతుల మీదుగా అవార్డు తీసుకోవడంపై బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ ఆధ్వర్యంలో కేడీసీసీ బ్యాంకులో కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం రైతులకు అందిస్తున్న బ్యాంకు సేవలు, తక్కువ వడ్డీకి రుణాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ కలీమ్‌పాషా, బ్యాంక్ సిబ్బంది హరితేజ, రవి, సాయిదీప, రైతులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ సందర్శించిన మాస్ట్రో విద్యార్థులు

కథలాపూర్, నవంబర్ 27 : కథలాపూర్ పోలీస్ స్టేషన్‌ను బుధవారం మాస్ట్రో స్కూల్ విద్యార్థులు సందర్శించారు. విద్యార్థులకు ఎస్ఐ నవీన్‌కుమార్ పోలీస్ స్టేషన్‌లో విధులు, చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థినులకు ఫోక్సో చట్టంపై వివరించి ధైర్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆకుల రంజిత్, ఉపాధ్యాయులు రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన టీజీవో నూతన కార్యవర్గం

జగిత్యాల టౌన్, నవంబర్ 27: కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన టీజీవో కార్యవర్గం కలెక్టర్ బీ సత్యప్రసాద్‌ను, అదనపు కలెక్టర్ బీఎస్ లతను, డీఆర్డీవో రఘువరన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అధ్యక్షుడు కందుకూరి రవిబాబు, టీజీవో నాయకులు ఏవో హన్మంతరావు, రాజేందర్‌రెడ్డి, గణేశ్, అత్తినేని శ్రీనివాస్, డాక్టర్ అంజిత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

కలెక్టర్ సత్యప్రసాద్

ధర్మపురి, నవంబర్ 27 : ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. ధర్మపురి పట్టణంలోని ఏఎంసీలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని, బుగ్గారం మండలం యశ్వంతరావ్‌పేట గ్రామంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాలకు ధాన్యం ఎంతమొత్తంలో వస్తున్నది, ధాన్యానికి సంబందించి తేమ ఏవిధంగా ఉందని పరిశీలించారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం, కొనుగోలు చేయాల్సిన ధాన్యం వివరాలను ఆరాతీశారు. అలాగే సన్నరకం ధా న్యానికి ప్రభుత్వం ఇచ్చే రూ. 500 బోనస్ రైతులకు ఎప్పటికప్పుడు ఖాతాలో జమ చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగవంతంగా మిల్లులకు తరలించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో మధుసూదన్, డీఆర్డీవో రఘువరన్, తహసీల్దార్ కృష్ణచైతన్య, ఎంపీడీవో రవీందర్

కొనుగోలు కేంద్రంలో మాట్లాడుతున్న కలెక్టర్

వృద్ధురాలిని కాపాడిన పోలీసులు

వృద్ధురాలిని బంధువులకు అప్పగిస్తున్న పోలీసులు

ధర్మపురి రూరల్, నవంబర్ 27 : మండలంలోని రాయపట్నం వద్ద గోదావరిలో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ ఓ వృద్ధురాలిని అక్కడే ఉన్న పోలీసులు కాపాడి ధర్మపురి పోలీస్‌స్టేషన్‌కు తరలించి, ఆమె బంధువులకు అప్పగించారు. ఎస్ఐ ఉదయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. దండేపల్లి మండలం ద్వారక గ్రామానికి చెందిన సాయిని మల్లేశ్వరి ఇంట్లో గొడవపడి రాయపట్నం గోదావరి వంతెన వద్దకు చేరుకుంది. వంతెనపై నుంచి గోదావరిలో దూకే ప్రయత్నం చేయగా, అక్కడే ఉన్న పోలీసులు ఆమెను గమనించి నచ్చజెప్పి స్టేషన్‌కు తరలించారు. బంధువులకు సమాచారం అందించి వారికి అప్పగించారు.

లక్ష్మీపూర్‌లో నెట్‌బాల్ ఎంపిక పోటీలు

జగిత్యాల రూరల్, నవంబర్ 27: మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం స్కూల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పాఠశాలల అండర్-14 బాలబాలికల నెట్‌బాల్ ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బీ గాయ త్రి, సరోజన, జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ లక్ష్మీరామ్ నాయక్, పీడీలు మల్లేశ్వరి, విజయ, ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అప్రమత్తంగా ఉండాలి

పాల్గొన్న అతిథులు

జగిత్యాల, నవంబర్ 27 : మహిళలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి ప్రసాద్ సూచించారు. జిల్లా కేంద్రంలోని సఖీ కేంద్రంలో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ ప్రసాద్ ఆధ్వర్యంలో తేజస్ ఫౌండేషన్‌చే సఖీ కేంద్రంలో లీగల్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎల్ఎస్ఏ కార్యదర్శి మాట్లాడుతూ ఏదైనా సమస్య వచ్చినట్లయితే సామరస్యంగా సమస్యను పరిష్కరించుకునే దిశగా అందరూ వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల సీడీపీవో మమత, జిల్లా సాధికారక కేంద్రం కోఆర్డినేటర్ అశ్విని, సూపర్‌వైజర్ పవిత్ర, సపోర్ట్ ఏజెన్సీ సీఈవో అటుకుల శ్రీనివాస్, సఖీ సెంటర్ అడ్మిన్ కే లావణ్య పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరండి

మల్యాల, నవంబర్ 27 : రాబోవు విద్యాసంవత్సరానికి సంబందించి పదో తరగతి విద్యార్థులతో కాసేపు ప్రత్యేకంగా సమావేశమైన మల్యాల జూనియర్ కళాశాల అధ్యాపక బృందం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. కళాశాల ప్రిన్సిపాల్ శివరామకృష్ణ నేతృత్వంలో తాటిపల్లి, బల్వంతాపూర్ గ్రామంలో పదో తరగతి విద్యను అభ్యసిస్థున్న విద్యార్థులతో కాసేపు ప్రత్యేకంగా సమావేశమై రాబోవు విద్యాసంవత్సరంలో ప్రైవేట్‌లో చేరకుండా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని, తద్వారా ప్రభుత్వ కళాశాలలో చేరితే చేకూరే ప్రయోజనాలను సైతం వివరించారు. ప్రైవేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ కళాశాల సిబ్బంది ముందస్థుగా అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించడంతో పలువురు జూనియర్ కళాశాలసిబ్బందిని సైతం ప్రశంసిస్తున్నారు.

మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ

వెల్గటూర్, నవంబర్ 27 : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా డిసెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని ఎండపల్లి మండల మాల సంఘం ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాలల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బొల్లం మల్లేశం, మండలాధ్యక్షుడు రెడ్డిమల్ల తిరుపతి, ఉపాధ్యక్షుడు గంగాధర్, నాయకులు కంది విష్ణు మూర్తి, గౌరి ప్రభాకర్, గంగయ్య, గాదం భాస్కర్, దేవి అనిల్, కేడెం చంద్రయ్య, జివ్వ శ్రీనివాస్, బత్తుల శ్రీనివాస్, లక్ష్మణ్, దామోదర్, చిరంజీవి, కిరణ్, రాజ లింగయ్య పాల్గొన్నారు.

ఓటు హక్కు నమోదు చేసుకోండి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ

జగిత్యాల, నవంబర్ 27 : ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరుగా డిసెంబర్ 9 లోగా నమోదు చేసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నవంబర్ 23 నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు ఎన్నికల కమిషన్ గడువు పెంచిందన్నారు. పట్టభద్రులు తమ ఓటు హక్కు నమోదు చేసుకోవడానికి మరో 13 రోజుల గడువు మాత్రమే ఉందని, పట్టభద్రులు, ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. దరఖాస్తుతో పాటు వారి ఆధార్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు, డిగ్రీ సర్టిఫికెట్ల జిరాక్స్‌ప్రతులు బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులకు అందజేస్తే ఆన్‌లైన్‌లో నమోదు చేసి, సర్టిఫికెట్లు సబ్మిట్ చేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టభద్రులందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా, సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేశ